శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## రాష్ట్రంలో ఇలాంటి కళాశాల మరొకటి లేదు

- ఆడ బిడ్డల భవిష్యత్తు కోసం ప్రయోగాత్మకంగా స్థాపించాను
- 150 ఉన్న విద్యార్థుల సంఖ్య 1500కు పెరిగేలా అందరూ కష్టపడాలి
- సరైన సమయంలో సరైన మంచి నిర్ణయం తీసుకోండి
- ఈ వయసులో మీరు తీసుకునే నిర్ణయం మీ జీవితాన్నే మార్చేస్తుంది
- షేక్ అబ్దుల్ అజీజ్, ఏపీ వక్ఫ్‌బోర్డు చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు




**నెల్లూరు, జులై 20, ప్రభాతవార్త –వైద్యం** నెల్లూరు నగరంలోని జెండా వీధిలో గల పీఎస్ఎం మహిళా జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్ డే కార్యక్రమంలో ఏపీ వక్ఫ్‌బోర్డు చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ కోసం విద్యార్థులు ప్రత్యేక గానం తయారు చేసి, ఆ గానంతో ఆయనకు విద్యార్థులుఘన స్వాగతం పలికారు. అనంతరం గతేడాది అత్యధిక మార్కులు సంపాదించిన విద్యార్థులను మెమోంటోతో సత్కరించారు. అనంతరం అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ నా సొంత బిడ్డలు పలికినట్టు ఇక్కడి విద్యార్థులు స్వాగతం పలికారు అని అన్నారు. మన జీవితకాలంలో మరుపురానిది బాల్యమేనని, ఇక్కడ కల్మషం లేని స్నేహం దొరుకుతుందని అన్నారు. ఈ వయసులో మీరు తీసుకునే చిన్న నిర్ణయం మీ జీవితాన్నే మార్చేస్తుందని, సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకోవాలని అన్నారు. మీ జీవితంలో మీ తల్లిదండ్రులు గురువులే మీకు హీరోలని అన్నారు. ఆడ బిడ్డలకు ఉన్నత చదువులు అందించాలన్న ఆలోచనతో కాలేజీని స్థాపించామని మంచి ఫలితాలు సాధించి 150 మంది ఉన్న విద్యార్థుల సంఖ్యను 1500కు పెరిగే విధంగా కష్టపడాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇటువంటి కాలేజీ మరొకటి లేదని దీనిని ప్రభుత్వం డిజైన్ చేయలేదని ఆడ బిడ్డల భవిష్యత్తు కోసం ప్రయోగాత్మకంగా తీసుకొని తానే స్వయంగా కాలేజీను స్థాపించానని అన్నారు. ఈ కార్యక్రమంలో జాఫర్ షరీఫ్, ఇంతియాజ్, నౌషాద్, జాఫర్, జమీర్, రబ్బానీ, ఆశ్రాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## యాక్సిస్ బ్యాంక్‌లో భారీ స్కామ్

**రుణాల కోసం పేక్ కంపెనీ సృష్టించి 56 మంది పేర్లతో రూ. 10 కోట్ల 60 లక్షలు దోపిడి**




**ముత్తుకూరు, జూలై 20, ప్రభాతవార్త** ముత్తుకూరులో 10 కోట్ల 60 లక్షలు రూపాయిలు యాక్సిస్ బ్యాంకులో భారీ స్కామ్ వెలుగులోకి వచ్చింది. ఈ కుంభకోణంలో కేటుగాళ్ళు కీలక పాత్ర వహించారు. అమాయక గిరిజనులకు లోన్లు ఇప్పిస్తామని సుమారుగా 56 మంది పేర్లతో రుణాలు తీసుకుని కాజేసారు. ఫేక్ కంపెనీ ఏర్పాటు చేసి అందులో గిరిజనులను ఉద్యోగులుగా చూపించి వారి పేరు మీద అప్లై చేయించి చేసిన వ్యక్తులు ఫేక్ కంపెనీలో ఆరు నెలలు పాటు గిరిజనులకు జీతాలు ఇస్తున్నట్లు స్టేట్మెంట్ క్రియేట్ చేసి లోన్లు తీసుకున్నారు. అయితే ఈ స్కామ్ 2022 – 24 మధ్య జరిగింది. గిరిజనులను యాక్సిస్ బ్యాంక్ యాజమాన్యం లోను కట్టమని నోటీసులు జారీ చేసింది. 2024లో నలుగురి పేరు మీద యాక్సిస్ బ్యాంక్ మేనేజర్ ఫిర్యాదు చేసారు. ఈ స్కామ్‌లో బ్యాంకు ఉద్యోగుల పాత్ర ఉన్నట్లు వ్యక్తమౌతున్నాయి. ఈ విషయాన్ని యానాది సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెంచలయ్య దృష్టికి తీసుకురావడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఇప్పటికైనా అధికార యంత్రాంగం అసలు దోషులను పట్టుకుని గిరిజనులను ఏ పాపం తెలియని గిరిజనులకు న్యాయం చేయాలని గిరిజన సంఘాలు కోరుతున్నాయి.

## నాయకులందరి కృషితో ఇంటింటికి టిడిపి విజయవంతం

- ఎంపి వేమిరెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి



**బుచ్చి జులై 20 ప్రభాతవార్త** ఎన్నికలలో ఇచ్చిన హామిలు అమలు చేస్తు పాలన సాగిస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. జులై 2 న ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంబించిన సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో భాగంగా కోవూరు నియోజకవర్గంలో గడపలన్ని పూర్తి అయిన సందర్బంగా ఆదివారం బుచ్చిరెడ్డిపాళెంలో ఎస్ఎస్ కళ్యాణ మండపంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో పాల్గోన్నారు. లక్ష గడపలు కావడంపై సంతోషం వ్యక్తం చేశారు. నాయకులు కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయడంతో డోర్‌టు డోర్ కార్యక్రమం విజయవంతం అయిందని అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం మండలంలో 36 వేల ఇండ్లు పూర్తి చేయడం అభినందనీయమని అన్నారు. పార్టీ నాయకుల మద్య సయోద్యకు కార్యకర్తల సమస్యలు పరిష్కరించేందుకు కో ఆర్డినేటర్లు పనిచేస్తున్నారని అన్నారు. కేడర్ నిత్యం ప్రజలలో ఉండాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాళెం మున్సిఫల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ,కోడూరు కమలాకర్‌రెడ్డి, ఏటూరు శివరామకృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, టిడిపి మండల అద్యక్షులు గుత్తా శ్రీనివాసులు, బత్తల హరికృష్ణా, ఎంవి శేషయ్యా, సీనియర్ నాయకులు పుట్టా సుబ్రమణ్యంనాయుడు , వింజం రామానాయుడు, మైనార్టీ నాయకులు షేక్ షబ్బీర్,షేక్ ఫర్వీనా, కౌన్సిలర్ అందె ప్రత్యూషా,తాళ్ళ వైష్ణవి, చిలకా బాలకుమార్, కావలి వెంకటేశ్వర్లు, రఘురామిరెడ్డి,దశరద్, శంకర్, మైనార్టీనాయకులు పెద్దఎత్తున పాల్గోన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు కొండంత అండ ఎమ్మెల్యే



**కోవూరు, జూలై 20, ప్రభాతవార్త :** ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. నెల్లూరు నగరం మాగుంట లేఔట్ లోని ఆమె నివాసంలో కోవూరు నియోజకవర్గ పరిధిలోని 32 మందికి 26 లక్షల 29 వేల 742 రూపాయల విలువ చేసే ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన 13 నెలల్లో ఇప్పటికి 13 సార్లు CMRF చెక్కులు పంపిణి చేసినట్లు తెలిపారు. అనారోగ్య బారిన పడి ఆర్థికంగా చితికి పోయి కష్టాలలో వున్న కుటుంబాలకు సిఎంఆర్ఎఫ్ సహాయం కొండంత అండ నిలుస్తుందన్నారు. కోవూరు నియోజకవర్గ పరిధిలో ఇప్పటి వరకు 235 మంది అనారోగ్య పీడితులకు 2 కోట్ల 80 లక్షల 90 వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేసి ఆదుకున్న సిఎం చంద్రబాబు నాయుడుకి ఈ సందర్భముగా ఆమె ధన్యవాదాలు తెలిపారు. అలాగే నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని 26 మంది అనారోగ్య పీడితులకు 74 లక్షల రూపాయలు CMRF ద్వారా యిప్పించారన్నారు. ఈ కార్యక్రమంలో ఇందుకూరు పేట, విడవలూరు, కొడవలూరు, కోవూరు, బుచ్చిరెడ్డి పాళెం మండలాలకు చెందిన టిడిపి నాయకులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, ఏటూరి శ్రీహరి రెడ్డి, మురళి,చెంచుకిషోర్, ముంగర గోపాల్, మధు, తదితరులు పాల్గొన్నారు.

## కండలేరులో 28.805 టీయంసీల నీటిమట్టం



**కండలేరుడ్యాం (రాపూరు), జూలై20, ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జలాశయంలో ఆదివారం ఉదయం నాటికి జలాశయంలో 28.805 టీయంసీల నిటిమట్టం నమెదు అయినట్లు కండలేరు ఎఇ తిరుమలయ్య తెలిపారు. జలాశయం నుండి హెడ్ రెగ్యులేటర్ ద్వారా 2500 క్యూసెక్కులు, లో లేవల్ స్యూయిస్ ద్వారా 100 క్యూసెక్కులు, చోప్పున మొత్తం 2600 క్యూసెక్కులు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ఎమ్మెల్యేగా నా కర్తవ్యం

- ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించండి
- పేదలకు కూడు, గుడ్డ, నీడ కల్పించడమే టీడీపీ విధానం
- కార్యకర్తల ఆదరాభిమానాలే నా బలం
- కొత్త, పాత నాయకుల సమన్వయంతో పార్టీని బలోపేతం చేసుకుందాం
- 1 లక్ష ఇళ్లకు తిరిగి ఏడాది పాలనలో ప్రభుత్వ పురోగతి వివరించిన పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు
- కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి





**ఇందుకూరుపేట, జులై 20, ప్రభాతవార్త** నాయకులు, కార్యకర్తలు ప్రజలతో మమేకం కావడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని రూపకల్పన చేశారన్నారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఇందుకూరు పేట మండలంలోని గంగపట్నం, రాముడుపాలెం గ్రామాలను పర్యటించారు. ఇంటింటికెళ్లి ప్రజల యోగ క్షేమాలు తెలుసుకుంటూ ప్రభుత్వ పథకాల అమలు తీరు గురించి ప్రజాభిప్రాయం అడిగి తెలుసుకున్నారు. స్థానిక సమస్యలు ఓపికగా విన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ రాముడుపాలెం గ్రామ ఎస్టీ కాలనీలో తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని స్థానిక సర్పంచ్, అధికారులను ఆదేశించారు. సచివాలయ సిబ్బంది ప్రత్యేక చొరువ తీసుకొని నిరక్షరాస్యులైన ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని కోరారు. గతంలో స్థానిక నాయకులు దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి చొరువతో గిరిజనులకు 450 ఆధార్ కార్డులు ఇప్పించిన విషయాన్ని ప్రస్తావిస్తూ స్థానిక నాయకులు, అధికారులు ఆధార్, రేషన్ కార్డులు లేని వారిని గుర్తించి వారికి ఆధార్ ఇప్పించి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయాలన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా లక్ష ఇళ్లకు వెళ్లి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన వియాలను వివరించిన కోవూరు నియోజకవర్గ పార్టీ శ్రేణులకు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలలోనికి తీసుకెళ్లడంలో వివిధ హోదాలలో ఉన్న పార్టీ శ్రేణులది కీలక పాత్ర అని తనకు అండగా నిలుస్తున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలను ఆమె అభినందించారు. కొత్తపాత నాయకులు పరస్పర సమన్వయంతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. పేదలకు పక్కా గృహాలు నిర్మించడంలో ప్రభుత్వం విధి విధానాలు రూపొందిస్తుందని పాత ఇళ్ల మరమ్మత్తులతో పాటు త్వరలోనే కొత్త ఇళ్ళు నిర్మించేందుకు కృషి చేస్తానన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రకటించిన సూపర్ సిక్స్ లో ఇప్పటికే 80 శాతం అమలు చేశామన్నారు. గతంలో గంగపుత్రులకు వేట నిషేధ సమయంలో 10 వేలు ఇస్తుంటే కూటమి ప్రభుత్వంలో మత్స్యకారులకు 20 వేలు ఇచ్చి ఆదుకున్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం విజయవంతంగా అమలు చేసిన పెన్షన్ పెంపు, దీపం పథకం ద్వారా ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు, తల్లికి వందనం పథకం పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ నెలలో అన్నదాత సుఖీభవ, ఆగష్టు 15న అమలు చేయనున్న మహిళకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకాలు అమలు చేసి మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందుకూరుపేట టీడీపీ మండల అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్‌రెడ్డి, టీడీపీ నాయకులు రావెళ్ల వీరేంద్ర నాయుడు, చెంచు కిషోర్ యాదవ్, కోడూరు కమలాకర్‌రెడ్డి, బండ్ల మల్లిఖార్జున, ఉదయ్, స్థానిక గ్రామ నాయకులు, పంచాయతీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## విద్యతోనే సమాజంలో ఉన్నత స్థానం- ఎంపీ వేమిరెడ్డి

- ఘనంగా గాండ్ల తెలికుల కులస్థుల ప్రతిభా పురస్కారాల అందజేత
- ఎంఎస్ఎంఈ కింద పరిశ్రమల ఏర్పాటుకు ప్రయత్నిస్తాం
- పోటీతత్వం పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపతాయి
- ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి





**నెల్లూరు రూరల్, జూలై 20, ప్రభాతవార్త** తల్లిదండ్రులు వారి పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని, ప్రతి నిత్యం పిల్లల చదువులపై ప్రత్యేక దృష్టి సారించాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం నగరంలోని పరమేశ్వరీ కల్యాణ మండపంలో అఖిల గాండ్ల, తెలికుల కులస్థుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు గ్రోసు సుబ్బారావు సహాయ సహకారాలతో 10వ తరగతి, ఇంటర్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల అందజేతలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం గాండ్ల కులానికి చెందిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ గాండ్ల తెలికుల కులస్థులలో 10, ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చూపిన వారికి అఖిల గాండ్ల, తెలికుల కులస్థుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నగదు పురస్కారాలు అందజేశారు. అవార్డులు అందిస్తూ విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని ప్రోత్సహిస్తున్న సంఘ సభ్యులకు అభినందనలు తెలిపారు. గ్రోసు గోపాలయ్య, అనంతరం ఆయన కుమారుడు సుబ్బారావు అసోసియేషన్ తరఫున మంచి సేవలు అందిస్తున్నారని చెప్పారు. తనకు చదువు అంటే ఎంతో ఇష్టమని, అందుకే పేద పిల్లల కోసం ప్రత్యేకంగా స్కూల్ ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి చేరి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని చెప్పారు. గాండ్ల కులస్థుల అభివృద్ధికి సీఎం చంద్రబాబు, నారా లోకేష్ కట్టుబడి ఉన్నారన్నారు. ఈ సందర్భంగా గోపాలయ్యతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వృద్ధాశ్రమంలో తాను చేసిన కార్యక్రమాలను వివరించారు. గాండ్ల, తెలికుల కులాల యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ఎంఎస్ఎంఈ కింద పరిశ్రమల ఏర్పాటుకు ప్రయత్నిస్తామన్నారు. తప్పకుండా ప్రభుత్వం తరఫున ఏం చేయగలమో చేస్తామని స్పష్టం చేశారు. డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించేలా అవార్డులు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. కులాన్ని బలోపేతం చేసుకుంటూనే వారికి ప్రోత్సాహకాలు అందజేయడం అభినందనీయమన్నారు. రాష్ట్ర అధ్యక్షులు గ్రోసు సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించేందుకు క్రమం తప్పకుండా పురస్కారాలు అందిస్తున్నామన్నారు. సుమారు 31 మంది విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. వీటిని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు మంచి స్థాయికి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు గిద్దలూరు ప్రభాకర్ రావు, ప్రధాన కార్యదర్శి తిరుపతి హర గోపాల్, కుల సంఘ నాయకులు, టీడీపీ నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, గుడి హరిరెడ్డి, ముంగమూరు చైతన్య, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కామాక్షితాయికి ఆషాడమాస సారె : సమర్పించిన వేమిరెడ్డి దంపతులు







**బుచ్చి జులై 20 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయికి ఆదివారం నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆషాడ మాస సారె సమర్పించారు. అమ్మవారి ఆలయానికి చేరుకున్న వేమిరెడ్డి దంపతులకు ఆలయ అర్చకులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. అత్యంత భక్తి శ్రద్దలతో సారెను నెత్తిన పెట్టుకొని వేమిరెడ్డి దంపతులు ఆలయంలో ప్రదక్షణలు చేశారు. అనంతరం శాకాంబరి ఆలంకారంలో ఉన్న కామాక్షితాయిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు, వేమిరెడ్డి దంపతులకు ఆలయ అర్చకులు వేదాశర్వచనాలు అందజేశారు. అనంతరం అమ్మవారి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ, ఆలయ ఇఒ ఆర్వభూమి శ్రీనివాసులురెడ్డి, జొన్నవాడ దేవస్దానం కామాక్షితా యి ఉత్సవ కమీటి మాజీ చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి, జొన్నవాడ దేవస్దానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, పుట్టా లక్ష్మీకాంతమ్మ, జొన్నవాడ సర్పంచ్ కందికట్టు పెంచలయ్యా, కనపర్తి నాగేంద్ర,తిరువాయిపాటి నందకుమార్, ముంగర సుధాకర్, శ్రీశైల శశిశేఖర్‌శర్మ, పాలూరు చాముండేశ్వరీ, కొల్లపూడి శారద, పెన్నతూరు సుమలత, గంద్రకోట రమాదేవి, జొన్నలగడ్డ వరలక్ష్మీ, ఇమ్మడిశెట్టి సౌజన్యలక్ష్మీ , బుచ్చి నగర పాలక పంచాయితీ వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి ,కౌన్సిలర్ అందె ప్రత్యూషా, మోర్ల మురళీ, బిజెపి రూరల్ అద్యక్షులు మనోహర్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఇనుగూరు బాలయ్య, తదితరులు పాల్గోన్నారు.

## ప్రజల సమస్యలు తెలుసుకునేందుకే ఇంటింటికి పర్యటన

**- సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే**



**కందుకూరు, జులై 20, ప్రభాతవార్త :** కందుకూరు పట్టణంలోని 27వ వార్డు విప్పగుంట రోడ్డులోని వినాయక స్వామి విగ్రహం వద్ద జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతి ఒక్కరూ తమ తమ నియోజకవర్గాల్లో పర్యటించి ఇంటింటికి తిరుగుతూ వారికి ఏ సమస్యలు ఉన్నాయో తెలుసుకోవడానికి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలియజేశారు. ప్రతి ఇంట్లో చదువుకునే పిల్లలకు తల్లికి వందనం పథకం వచ్చిందా లేదా, పెన్షన్ వస్తుంటే ఎంత వస్తుంది ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నాయి అంటూ తెలుసుకునేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కందుకూరు ప్రజలు పని చేసే వారికి పట్టం కట్టారని ఇవాళ మంచి ఫలితాలు చూస్తున్నారని రాబోయే రోజుల్లో మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ సహకారంతో కందుకూరు పట్టణంలో రోడ్డు వెడల్పు డివైడర్ సెంట్రల్ లైటింగ్ తో పట్టణ రూపురేఖలు మారబోతున్నాయని ఎమ్మెల్యే అన్నారు. వార్డులో ఏవైనా సమస్యలు ఉంటే ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చినచో వాటి పరిష్కారానికి ఖచ్చితంగా కృషి చేస్తానని వార్డు ప్రజలకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గత ఐదేళ్లలో రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ పూర్తిగా పోయిందని రాష్ట్రంలో పరిశ్రమలు రావాలంటే జే టాక్స్ కట్టలేక పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయాయని, కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రం పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు శివ సూర్య, పార్టీ నాయకులు ఉన్నం వీరస్వామి, ఉప్పుటూరి శ్రీనివాసరావు, ముచ్చు శ్రీనివాసరావు, చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, తలమంచి బ్రహ్మయ్య, సవిడిబోయిన కృష్ణ, కొత్తకోట మహేష్, కొత్తకోట మాల్యాద్రి, కొచ్చర్ల వెంకటేశ్వర్లు, తన్నీరు సుధాకర్, పాకల మాల్యాద్రి, గొర్రెపాటి రోశయ్య, మేడ మల్లిఖార్జున, దామా రాంబాబు, రావూరి రామకోటయ్య, గడ్డం మాలకొండయ్య, ముచ్చు వేణు, రూబి ఘట్టమనేని సుబ్బారావు, చుండూరి శ్రీను, పీలా శ్రీను, పొన్నగంటి వెంకటరావు, షేక్ రూబీ, ముప్పవరపు వేణు, యర్రా ముసలయ్య, గుమ్మ శివ, తిరువల్లూరి హరి, దాసరి ప్రమోద్, సుదర్శి శ్యామ్, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మనుబోలమ్మకు వైభవంగా పొంగళ్ళు



**మనుబోలు జులై 20 ప్రభాతవార్త :** మనుబోలు గ్రామ దేవత అయిన మనుబోలమ్మకు ఆషాడ మాసం పురస్కరించుకోని చలిపిండి పానకాలతో పాటు పొంగళ్ళను పొంగించారు. ఇందులో భాగంగా ఆదివారం మనుబోలు గ్రామం అంతా కలిసి చలిపిండి పానకాలు సమర్పించారు. మహిళలు పెద్దఎత్తున పొంగళ్ళు పొంగించారు. ఈకార్యక్రమాలకు మనుబోలు ప్రజలే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి భారీగా తరలివచ్చారు. అర్చకులు సాయి కుమార్ శర్మ ఆషాడ మాసం యొక్క విశిష్టత గురించి తెలియజేశారు. అలాగే భక్తులకు నాగరప్పమ్మకు క్షర పంచామృత అభిషేకం నిర్వహించి కుంకుమార్చన నిర్వహించారు. భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

## ఆరోగ్య ఖర్చులకు 36 వేలు ఆర్థిక సహాయం




**సీతారామపురం జులై 20 ప్రభాతవార్త :** స్దానిక బస్టాండ్ సెంటర్ బార్‌బార్ షాపు నిర్వాహకుడు ఎడమ కంటి సుబ్రమణ్యం అనారోగ్యానికి గురై కంటి చూపు కోల్పోవడంతో ఆదివారం మండల వైఎస్ఆర్‌సిపి యువత ఆద్వర్యంలో వైద్య ఖర్చుల కోసం సేకరించిన 36 వేల నగదును అందజేశారు. అందరికి సుపరిచితుడైన సుబ్రమణ్యం త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో మండల వైఎస ఆర్ సిపి ఉపాధ్యాక్షులు రామిశెట్టి తిరపతయ్య, మండల యూత్ అద్యక్షులు కనుమర్లపూడి పవన్ కుమార్ ,ఆర్లె కాశీ, ఈగల రఘు,విజయ్, అహ్మద్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

## చేనేత వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నా కూటమి ప్రభుత్వం



**నెల్లూరు రూరల్, జులై 20, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లోని చేనేతల సమస్యలపై వైసిపి పార్టీ రాష్ట్ర పర్యటనలో భాగంగా నెల్లూరుకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ దేవాంగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బీరక సురేంద్ర, ఏలూరు వైసిపి చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి కొండపల్లి పరమేశ్వర రావు, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పముజుల హరి, సర్వేపల్లి నియోజకవర్గం వైసీపీ చేనేత విభాగం అధ్యక్షులు పముజుల శంకరయ్యలు మాట్లాడుతూ చేనేత సహకార సంఘాల ప్రభుత్వం పట్టించుకోవడం లేదు దీని వలన చేనేత వ్యవస్థ నిర్వీర్యం అవుతున్నాయి. ప్రభుత్వం వెంటనే చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు లేదా పాలక మండలి నియమించాలి అని డిమాండ్ చేస్తున్నామన్నారు. జగన్ ప్రభుత్వంలో నేతన్న నేస్తం ద్వారా మగ్గం ఉన్న వారికి ఏడాదికి 24000 ఇచ్చి ఆదుకొన్నారు, కానీ ఆ పథకాన్ని కూడా కూటమి ప్రభుత్వం అమల్లోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. చేనేత సహకార సంఘాల నిర్వీర్యం అవుతున్నాయి కావున వెంటనే సహకార సంఘాల, అఫ్కో పాలక మండలి నియమించాలి లేదా ఎన్నికలు నిర్వహించాలి. 200 యూనిట్లు విద్యుత్ జివోకి పరిమితం చేయకుండా వెంటనే అమలు చేయాలి, అఫ్కో చైర్మన్‌ని నామినేట్ చేసి ఇంతవరకు జిఓ ఇవ్వకపోవడం దారుణమన్నారు. చేనేత వర్గం పై కూటమి ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరికి తార్కాణం. ప్రభుత్వం తలుచుకొంటే జిఓ ఇవ్వలేదా అని అడుగుతున్నామన్నారు. చేనేత వర్గం మద్దతుతో గెలిచిన లోకేష్ దీని పై వెంటనే స్పందించాలి. కూటమి ప్రభుత్వం దేవాంగ కార్పొరేషన్ ఏర్పాటు చేయకుండా దేవాంగ కులస్థులను వేరే కార్పొరేషన్లో డైరెక్టర్ పదవులు ఇచ్చి దేవాంగ కులాన్ని అవమానించటాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఎన్నికల్లో జిఎస్‌టి గురించి హామీ ఇచ్చిన లోకేష్ ఇప్పటి వరకు దాని గురించి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. ఆకలి చావులు లేకుండా చూడవలసిన భాద్యత ప్రభుత్వానిదే కానీ అభివృద్ధి అని కొంగ జపం చేస్తున్నా ప్రభుత్వం పేదల సంక్షేమం పట్టించుకోకపోవడంతో ప్రజల్లో కూటమి ప్రభుత్వం పై ఆశలు సన్నగిల్లుతున్నాయి. ఈ సమస్యలపై తగిన పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.

## దేవాంగ సంక్షేమ వధూవరుల పరిచయ వేదిక




**నెల్లూరు రూరల్, జులై 20, ప్రభాతవార్త :** దేవాంగ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రా స్థాయి దేవాంగుల ద్వితీయ వివాహ పరిచయ కార్యక్రమం నెల్లూరు రూరల్‌లోని హెచ్ఆర్ కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వధూవరులు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ దేవాంగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బీరక సురేంద్ర, రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం కోశాధికారి కొండపల్లి పరమేశ్వరరావు, ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ మన్నెం సతీష్, అసోసియేట్ అధ్యక్షులు సజ్జా వెంకట సురేష్ ,ప్రధాన కార్యదర్శి పముజుల శంకరయ్య, కోశాధికారి కొండా మాధవయ్య, కళ్యాణ విభాగం అధ్యక్షులు కన్నా రవీంద్ర, కార్యదర్శి మాదన ఉదయభాస్కర్, కన్వీనర్ వార్త రాజేంద్రప్రసాద్, గౌరవ సలహాదారులు గౌర బత్తిన హజరత్, ఎర్ర ధనుంజయ, మోహన్రావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వరి ఆలయ శ్రావణమాస ఆహ్వాన పత్రిక



**నెల్లూరు రూరల్, జులై 20, ప్రభాతవార్త :** రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రావణమాస మహోత్సవ ఆహ్వానం కరపత్రము (పాంప్లెట్) ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రూరల్ ఎమ్మెల్యే మాట్లాడుతూ తేదీ 25.7.25 శుక్రవారం నుండి 23.08.25 శ్రావణమాస మహోత్సవాలు జరుగుతాయని ప్రతి ఒక్కరూ శ్రీ అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపాకటాక్షం పొందవలసినదిగా తెలియజేసారు. తదుపరి శ్రావణమాస వివరములు 8.8.25 మూడో శుక్రవారం వరలక్ష్మి వ్రతం, సామూహిక లక్ష కుంకుమార్చన తేదీ 25.07.25, 01.08.25, 08.08.25, 15.08.25, 22.08.25 శుక్రవారంలో జరుగును. కాత్యాని వ్రతం మంగళవారాలు, పూలంగి సేవ పల్లకి సేవ కార్యక్రమాలు జరుగును. తేదీ 22.8.25 శుక్రవారం ధాన్యంతో (వడ్లు) శ్రీ అమ్మవారికి ప్రత్యేక అలంకారం చేయబడును. భక్తులు శ్రీ అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదల స్వీకరించి శ్రీ అమ్మవారి కృపా కటాక్షములు పొందవలసినదిగా తెలిపారు.

## పద్మజ రెడ్డి నోరు అదుపులో పెట్టుకో దళిత నాయకురాలు పల్లం శేషమ్మ



**విడవలూరు, జులై 20, ప్రభాతవార్త :** కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పై అసభ్యకరమైన పదజాలంతో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడడం సరైన విధానం కాదని మాల మహానాడు దళిత నాయకురాలు పల్లం శేషమ్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ మహిళ ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు మహిళాగా ఎంపీపీ పద్మజా రెడ్డి మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. వ్యక్తిగత విషయాలను మీకు తెలియపరచి సర్టిఫికెట్ తీసుకోవాలనా చెప్పండి సూటిగా ప్రశ్నించారు. కోవూరు నియోజకవర్గంలో మాట్లాడే మహిళలు లేక ఆత్మకూరు నియోజకవర్గం ఏఎస్ పేట మండలం నుండి తరలి రావాలా? మాట్లాడే ముందు ఎవరు ఎలాంటి వారు తెలుసుకొని మాట్లాడాలే తప్ప వ్యక్తిగత విషయాలకు జోక్యం చేసుకోకూడదని ధ్వజమెత్తారు. అసలు జరిగిన విషయం ఏమిటి మీరు మాట్లాడేది ఏంటి అది తెలుసుకొని మాట్లాడాలి తప్ప ఇలా మహిళా పై మహిళా హేళన చేసుకుని మాట్లాడడం, మనకి కుటుంబ సభ్యులు ఉన్నారు. వారిలో మహిళలు లేరా ఇలానే మాట్లాడతారా? రాజకీయం ఉంటే రాజకీయంలా మాట్లాడాలి వ్యక్తిగత విషయాలు జోక్యం చేసుకుంటే మీ విషయాలను కూడా బయట తీసుకురావడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్వామి దాసు, దళితులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ రూపంలో అంకమ్మ తల్లి



**విడవలూరు, జులై 20, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో గ్రామ దేవతగా వెలసియున్న అంకమ్మ తల్లికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఉదయం నుండి అభిషేకాలు, కుంకుమ అర్చన, రాత్రి పల్లకి సేవ భక్తులచే అత్యంత వైభవంగా అర్చకులు కొర్నాగిరి ఆధ్వర్యంలో చేశారు. ఉదయం భక్తులు అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి వారి మొక్కులు తీర్చుకొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా ఆలయ సేవకులు వ్యవహరించారు.

## జామియా మసీదు స్మశాన వాటిక లో శ్రమదానం



**బిట్రగుంట జులై 20 ప్రభాతవార్త:** బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీ లోని జామియా మసీదు పరిధిలో ఉన్న ముస్లిమ్స్ స్మశాన వాటికలో గత కొంతకాలంగా పేరుకుపోయిన చెత్త చెట్లనిఆదివారం ముస్లిం మత పెద్దలు శ్రమదానం తో శుభ్రం చేయడం జరిగిందని బిఎంఆర్ యువసేన అధ్యక్షులు సమి ఉల్లా తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రంజాన్, మొహరం వంటి రోజులలోనే కాకుండా నెలలో రెండు రోజులు ఇందుకోసం కేటాస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం లో . ఎమ్‌ఏ బేగ్. రఫీ, తదితరులు పాల్గొన్నారని సమి చెప్పారు.

## కోవూరుపల్లి లో పొంగళ్ళు

**బిట్రగుంట జులై 20 ప్రభాతవార్త:** బోగోలు మండలం కోవూరుపల్లి గ్రామంలో ఆదివారం ఆషాడమాసం చివరి ఆదివారం కావడంతో గ్రామదేవత పోలేరమ్మ కు పొంగళ్ళు పెట్టి తమ మొక్కుబడులు చెల్లించుకొన్నారు. ఈ కార్యక్రమం లో చుట్టుపక్కల గ్రామస్తులు, బంధువులు పాల్గొన్నారు.

## గిరిజన కాలనీ పక్కాగృహాలకు హామి ఇచ్చిన సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



**మనుబోలు జులై 20 ప్రభాతవార్త :** సంక్షేమ పథకాలను పక్కాగా అమలు చేస్తామని సర్వేపల్లి టిడిపి సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు.ఆదివారం మండలంలోని చెర్లోపల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గోన్న సందర్భంగా ఆయన మాట్లాడుతు చంద్రబాబు నాయుడు ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామిని తప్పనిసరిగా అమలు చేస్తామన్నారు. గ్రామంలో గిరిజనుల పరిస్దితి దారుణంగా ఉందన్నారు. 20 సంవత్సరాల క్రితం కట్టిన ఇళ్ళు సిదిలావస్థకు చేరుకున్నాయని అన్నారు. వాటి స్దానంలో నూతన గృహాలను నిర్మిస్తామన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని ఇళ్ళ గురించి గిరిజనులు అడగగా వాటి పడగొట్టేయండని అనడం ఎంత వరకు సబబు అని ఆయన ప్రశ్నించారు. తల్లికి వందనంలో జమ కాని తల్లులు ఖాతాలో నగదు జమ కాని వారి జాబితాను తీసుకొని జమ అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ గాలి రామకృష్ణారెడ్డి, మండల అద్యక్షులు పొన్నూరు రామకృష్ణయ్య, కలిగిరి వేణురెడ్డి, పొన్నూరు అశోక్,అల్లూరు సుమన్, తేజా,మస్తాన్‌నాయుడు, చేరెడ్డి పద్మనాభరెడ్డి, సాని వెంకటరమణయ్య, శివుడి రాజా గౌడ్, నాయకులు పాల్గోన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ భవనానికి పూర్వవైభవం వచ్చేనా..?



**నెల్లూరు అగ్రికల్చర్, జులై 20, ప్రభాతవార్త :** వ్యవసాయ ఉత్పత్తులు, వ్యవసాయ అనుబంధ రంగాల ఉత్పత్తుల మార్కెటింగ్ రంగంలో ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చి పెట్టే నెల్లూరు రూరల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిపాలన భవనం నేడు కళా విహీనంగా మారింది. గత 30 ఏళ్ల క్రితం నిర్మించిన భవనం కావడంతో భవనానికి ఉన్న రంగులు వెలిసిపోయి పురాతన భవనంలా దర్శనమిస్తోంది. ఈ భవనాన్ని మద్రాసు బస్టాండ్ ప్రాంగంలో ఏసీ కూరగాయల మార్కెట్ పక్కనే, 1994వ సంవత్సరంలో ప్రభుత్వం నిర్మించగా ఆనాటి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోతల వెంకట కృష్ణారెడ్డి, అక్టోబర్ 14వ తేదీ 1994వ సంవత్సరంలో ప్రారంభించి ఉన్నారు. ఆనాటి నుండి ఈనాటి వరకు ఎంత మంది మార్కెట్ కమిటీ చైర్మన్‌లు వచ్చినా, ఈ భవనం యొక్క ఆలనా పాలనా పట్టించుకోకపోవడంతో ప్రస్తుతం అది కళావిహీనంగా దర్శనమిస్తోంది. ఈ భవనంలో క్రింది భాగంలో మార్కెటింగ్ శాఖ అసిస్టెంట్ డైరక్టర్ కార్యాలయంతో పాటు పై అంతస్తులో ప్రభుత్వ మార్కెటింగ్ శాఖ కార్యాలయం, డీఈఈ కార్యాలయం, నూతనంగా బాధ్యతలు చేపట్టబోయే చైర్మన్ కార్యాలయాలు ఉన్నాయి. భవనం లోపలి భాగంలో కూడా ఫ్లోరింగ్ అంతా ఆశించిన స్థాయిలో లేకపోగా, భవనానికి ఉన్న ఇనుప గేట్లు కూడా తుప్పు పట్టి పూర్వ వైభవాన్ని పూర్తిగా కోల్పోయి ఉన్నాయి. ఈ మార్కెట్ కమిటీ ద్వారా ప్రభుత్వానికి ట్రేడ్ లైసెన్సుల రూపంలో ఏసీ కూరగాయాల మార్కెట్, అక్కడే ఉన్న కోనేరు మార్కెట్, ఆయా మార్కెట్లలో ఉన్న భవనాల అద్దె అంతే కాకుండా మార్కెట్ విక్రయదారుల నుంచి వసూళ్లు చేసే సెస్ ద్వారా సమకూరే ఆదాయంతో పాటు, ఈ కార్యాలయ పరిధిలో అన్ని రకాల ధాన్యాల క్రయ విక్రయాలు, రవాణాకు సంబంధించి వన్ పర్సెంట్ సెస్ వసూళ్లు రూపంలో కోట్లాది రూపాయలు ఆదాయం సమకూరుతోంది. అయినా ఈ భవనానికి పెయింటింగ్ వేసేందుకు కూడా నిధులు సమకూర్చలేని పరిస్థితిలో ఇప్పటి వరకు కొనసాగిన ప్రభుత్వాలు శ్రద్ధ చూపకపోవడం శోచనీయం. కార్యాలయాల్లో పని చేసే ఉద్యోగులకు స్టేషనరీ ఖర్చులు కూడా ప్రభుత్వం నుంచి అందకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు సమాచారం. ప్రస్తుతం రాబోయే చైర్మన్ అయినా ఈ భవనం యొక్క నాణ్యతను పరిశీలించి కార్యాలయ బోర్డు కూడా స్పష్టంగా కనిపించని స్థితిలో ఉన్న క్రమము నుంచి భవనం యొక్క పూర్వ వైభవం కోసం నూతన హంగుల రూపకల్పనకు ప్రయత్నాలు సాగిస్తారేమో వేచి చూడాల్సి ఉంది.

## పేదరిక నిర్మూలనే లక్ష్యంగా చంద్రబాబు పాలన



**కోవూరు, జులై 20, ప్రభాతవార్త :** సంపన్నులు సామాజిక అభివృలో భాగస్వాములు కావాలి. అసమానతలు లేని సమాజమే పి4 లక్ష్యం. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.పేదరికం లేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా చంద్రబాబు నాయుడు సుపరిపాలన అందిస్తున్నారన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. నెల్లూరు నగరం మాగుంట లేఔట్ లోని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి నివాసంలో నిర్వహించిన కోవూరు నియోజకవర్గ విజన్ యాక్షన్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ పి4 విధానం ద్వారా 2029 నాటికి పేదరిక నిర్మూలనకు కృషిచేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నియోజకవర్గంలో ఆగస్ట్ 15 నాటికి, 6 వేల నుండి 10 వేల కుటుంబాలను బంగారు కుటుంబాలుగా గుర్తించాలని ఆ లక్ష్య సాధనకై అధికారులు పక్కా ప్రణాళికతో పనిచేయవలసిన అవసరం ఉందన్నారు. కోవూరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో గ్రామ స్థాయి మరియు మండల స్థాయి అధికారులతో సర్వే చేయించి పి4 మార్గదర్శకులను గుర్తించి వారికి పి4 విధానంపై అవగాహన కల్పించాలని కోరారు. గ్రామాల వారీగా ఆసంపన్నులను గుర్తించి విదేశాలలో స్థిరపడిన వారు తమ స్వంత గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలనే సదుద్దేశం వున్న వారిని గుర్తించాలని కోరారు. నియోజకవర్గ పరిధిలోని పరిశ్రమల యజమాన్యాలు కొన్ని కుటుంబాలను దత్తత చేసుకొనేలా ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదరికం నిర్మూలన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల ఎంపీడీఓలు, తహసీల్దారులు మరియు నియోజకవర్గ విజన్ యాక్షన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సిద్దీపురంలో సుపరిపాలనలో తొలిఅడుగు



**సంగం జులై 20 ప్రభాతవార్త :** సంగం మండలం సిద్దీపురం గ్రామంలో రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్ర మానికి సీనియర్ నాయకులు, నీటి సంఘం అద్యక్షులు సూరా శ్రీనివాసులురెడ్డి టిడిపి నాయ కులు శ్రీకారం చుట్టారు. మండల పార్టీ అద్యక్షులు బాణా శ్రీనివాసులురెడ్డి సూచనల మేంకు ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణి చేయడం జరిగిందని అన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం అందజేస్తున్న సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిస్తు ఇంటింటికి కరపత్రాలు పంపిణి చేసినట్లు తెలిపారు.ఆగష్టు 15 నుండి ఉచిత బస్సు,తల్లికి వందనం,మహిళలకు మూడు సిలిండర్లు ఉచిత గ్యాస్,, రైతులకు సంబందించి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు వంటి వాటిని అమలు చేయడంతో ప్రజలు విశేషంగా ఆదరిస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో టిడిపినాయకులు నెల్లూరు పెంచలయ్య, గువ్వాడి చంద్రశేఖర్,తాళ్లూరు కిషోర్, సయ్యద్ సన్నావుల్లా, పఠాన్ పయాజ్, కోసూరు ఈశ్వరయ్య నాయకులు పాల్గోన్నారు.

## మధ్య వర్తిత్వముతో పెండింగ్ కేసులు పరిష్కారం

**బిట్రగుంట జులై 20 ప్రభాతవార్త:** కోర్టుల్లో మధ్యవర్తుత్వం ద్వారా పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించుకోవచ్చు అని కావలి లోక్ అదాలత్ సభ్యులు మరియు జిల్లా లోక్ అదాలత్ మధ్యవర్తుత్వం కేంద్రం సభ్యులు ఎం మాలకొండ రెడ్డి పేర్కొన్నారు. కోర్టుల్లో కేసులు అనేక కారణాలతో ఏళ్ల తరబడి పేరుకు పోతున్నాయని వాటిని త్వరగా పరిష్కరించి కక్షిదారులకు సమయం నగదు వృధాను అరికట్టేందుకు ఈ మధ్యవర్తుత్వం కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కక్షిదారులు ఈ మధ్యవర్తత్వంపై అవగాహన పెంచుకొని సత్వర న్యాయం పొందటానికి ముందుకు రావాలని కోరారు.

## ఉదయగిరిలో రోడ్డు ప్రమాదం



**ఉదయగిరి, జులై 20, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని సీతారాం పురం హైవే జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన డివైడర్‌ను ఆదివారం సాయంత్రం బైక్ ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడ్డ ఆయనను స్థానికులు గమనించి ప్రైవేటు అంబులెన్స్ కు సమాచారం ఇవ్వడంతో ఉదయగిరి ఆసుపత్రికి తరలించారు. అతని బ్యాగ్‌ను పరిశీలించగా మినీగా ఓంకార్ పేరుతో దగదర్తి సచివాల యంలో ఫిషరీస్ అసిస్టెంట్‌గా జాయినింగ్ రిపోర్టు ఉంది. సమాచారం అందుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## స్థానిక ఎన్నికల్లో వైసీపీని గెలిపిస్తే, మళ్లీ అథోగతి, పురోగతి ఉండదు



**ఉదయగిరి, జులై 20, ప్రభాతవార్త :** త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికల్లో వైసీపీ పార్టీని గెలిపిస్తే మళ్లీ అధోగతి పాలవుతారని పురోగతి ఉండదని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. ఆదివారం నియోజకవర్గంలోని ఉదయగిరి మేజర్ పంచాయతీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొన్నారు. మండలం, గ్రామ నాయకుల నాయకత్వంలో క్లస్టర్, యూనిట్, ఇన్‌ఛార్జీలు, బూత్ కన్వీనర్ల సారధ్యంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఇంటింటికి తిరిగి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను అందజేశారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. గ్రామం, వ్యక్తిగత సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో లోటు బడ్జెట్లో ఉన్నప్పటికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, తనకున్న అపార అనుభవంతో సంక్షేమానికి పెద్దపీట వేశాని తెలిపారు. గత ప్రభుత్వంలో ఉన్న వాలంటరీ వ్యవస్థను రద్దు చేసినప్పటికి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సచివాలయం, పంచాయతీ సిబ్బందితో సంక్షేమ పథకాలను ప్రతి గడపకు అందిస్తున్నారని తెలిపారు. ప్రతి నెల ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కోసం 36 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు విద్యా వ్యవస్థలో పెను మార్పులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. తల్లికి వందనం ద్వారా తల్లులు ఖాతాలకు నేరుగా 13 వేల రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం లాగా ఒక్క విద్యార్థికి కాకుండా ఇంట్లో ఎంత మంది చదువుతుంటే అంత మందికి 13000 అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిది అని తెలిపారు. నియోజకవర్గంలో 32,749 మంది విద్యార్థులకు తల్లికి వందనం వర్తించిందని తెలిపారు. మీరు కాకుండా ఒకటో తరగతి, పదవ తరగతి చదివిన విద్యార్థులకు వర్తించాల్సి ఉందన్నారు. వీరందరి తల్లుల ఖాతాలకు నేరుగా 13000 వంతున జమ చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఎన్టీఆర్ భరోసా ద్వారా 39,464 మందికి ప్రతి నెల ఒకటో తేదీన వాలంటీర్ వ్యవస్థ లేకుండానే పింఛన్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. దీనికి గాను నియోజకవర్గంలో ప్రతి నెల ప్రభుత్వం ద్వారా 17 కోట్ల 64 లక్షల రూపాయలు ఎన్టీఆర్ భరోసా పింఛన్లకు అందజేయడం జరుగుతుందన్నారు. దీపం కనెక్షన్ ద్వారా నియోజకవర్గంలోని 43,383 మంది ఆడపడుచులకు ఏడాదిలో మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు కూటమి ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. ఇవి కాకుండా ఈ నెల నుండి రైతన్నల కోసం అన్నదాత సుఖీభవ పేరుతో మూడు విడతలుగా ఏడాదికి 20 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. మొదటి విడత 6వేలు, రెండో విడత రూ.6వేలు మూడో విడత రూ.8వేలు అందజేయడం జరుగుతుందన్నారు. ఆగష్టు 15 నుండి అక్క చెల్లెమ్మల కోసం జిల్లా వ్యాప్తంగా తిరిగేందుకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. సుపరిపాలన అందిస్తున్న ప్రభుత్వానికి మీరందరూ అండగా నిలవాలని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సీహెచ్ బయన్న, నాయకులు ఎస్కే రియాజ్, షాపుద్దిన్, బొజ్జ నర్సింహులు, నల్లిపోగు రాజా, నల్లిపోగు నరసింహులు, మట్ల రామలక్ష్మణులు, ఎంపీటీసీ సభ్యురాలు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులను గౌరవంగా..ప్రేమగా చూడాలి




**కావలి రూరల్,జులై20ప్రభాతవార్త :** వృద్ధులను గౌరవంగా,ప్రేమగా చూడాలని డి.ఆర్. విశ్వోదయ సేవ సమితీ సభ్యులు కోరారు. ఆదివారం కావలిలో డి.ఆర్. విశ్వోదయ సేవా సమితీ వారు విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కావలి వెంగళ్ రావు నగర్‌లోని కార్యలయంలో డి.ఆర్. పేరు మీద 60 మంది నిరుపేద వృద్ధులకు రూ.60 వేలు విలువ చేసే 10 కేజిల బియ్యం, వంటింటి, సరకులు, నగదు 60 రూపాయిల వంతున ఒక్కోక్కరికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సేవా సమితీ డైరెక్టర్ కూనం తాతిరెడ్డి మాట్లాడుతూ డి.ఆర్ గొప్ప మానవతావాది అని, విద్యాదాత అని, వారు సమాజానికి చేసిన సేవలు అమూల్యమని తెలిపారు. ప్రతి ఒక్కరు వృద్ధులను, గౌరవంగా, ప్రేమతో చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్ కుమార్ రెడ్డి, సేవా సమితి డైరెక్టర్ కూనం తాతి రెడ్డి, జె.బి.సెల్ఫ్ ఫైనాన్స్ డైరెక్టర్ మాలియాద్రి, సభ్యులు సతీస్, సింగ్, నల్లూరు రామకృష్ణ తదితరులున్నారు.

## డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో పాలిటెక్నిక్ ఓరియేంటేషన్



**కావలి రూరల్,జులై20ప్రభాతవార్త :** డి.బి.ఎస్ పాలిటెక్నిక్ కళాశాలలో ఆదివారం ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దామిశెట్టి బాల సురేష్ బాబు విద్యార్థులనుద్ధేశించి మాట్లాడుతూ ఇంజనీరింగ్ కళాశాలకు అనుభందంగా పాలిటెక్నిక్ కళాశాల వుండటం వల్ల ఉద్యోగ అవకాశాలు మెండుగా వుంటాయని, విద్యార్థి ప్రధమ సంవత్సరం నుండి ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకోని చదువు కోనసాగించాలని సూచించారు. ఆసక్తితోనే అన్ని విషయాలు నేర్చుకోగలం అని కళాశాల సెక్రటరీ పేర్కోన్నారు. కాళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు మాట్లాడుతూ అనుబజ్ఞులైన ఆద్యాపకులు, ఆధునిక ల్యాబ్‌లు ఆందుబాటులో వున్నాయని ప్రతి విద్యార్థి, ల్యాబ్‌లు, లైబ్రరీలు చక్కగా వినయోగించుకోని మంచి భవిష్యత్తును ఏర్పరుచుకోవాలని సూచించారు. కళాశల ప్రిన్స్‌పాల్ డా.టివి రావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి ఉద్యోగ కల్పనే ధ్యేయంగా కళాశాల పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ దామశెట్టి మల్లిఖార్జున రావు, పరిపానాధికారి జి.రమేష్ బాబు,పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్స్‌పాల్ మరియు అన్ని విభాగాల అధిపతులు, ఆధ్యాపకేతర సిబ్బంది,పలువురు విద్యార్థినీ, విద్యార్థులు తదితరులున్నారు.

## మున్సిపల్ కార్మికుల సమలస్యల పరిష్కారానికి యూనియన్ అండ



**కావలి రూరల్,జులై20ప్రభాతవార్త :** మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి నేతాజి మున్సిపల్ యూనియన్ అండ వుంటుందని నాయకులు తెలిపారు. ఆదివారం నెల్లూరు జిల్లా, కావలిలో నేతాజీ మున్సిపల్ యూనియన్ సమావేశం శ్రీనివాసా కళ్యాణ వేదిక నందు నిర్వహించారు. ఈ సమావేశం ఎ.పి టియూసీసీ కేంద్ర కమిటీ సభ్యులు టి. రామచంద్రయ్య ఆధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో డి.వి.ఎన్ రాజా మాట్లాడుతూ సంఘటిత ,ఆసంఘటిత రంగంలో వున్న కోట్లాదిమంది కార్మికులకు అండగా టీయుసీసీ జాతియ గుర్తింపు పోందిన ప్రధాన కార్మిక సంస్థగా వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్(డబ్యూ.ఎఫ్,టి.యు)అనుబంధ సంస్ధగా టియుసీసి జాతియ స్ధాయిలో పనిచేస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం 1925లో బ్రిటీష్ ప్రభుత్వంపై పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కూడా తోలగిస్తున్నదని, వందేళ్ల కార్మిక ఉద్యమ చరిత్రలో కార్మికులకు చట్టబద్ధత రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు విపలమైతున్నాయని ప్రభుత్వాలు ప్రవేటికరణను ప్రోత్సహిస్తూ, ప్రభుత్వ పారిశ్రామికరణను నిర్వీర్యం చేస్తున్నదని, కార్మికులు చట్టబద్ధ రక్షణకై కార్మికులు హక్కుల రక్షణకై టియుసీసీ కట్టుబడి వుందన్నారు. నేతాజి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. నూతన కమిటీ గౌరవాధ్యక్షులుగా డివిఎన్ రాజు, ఆధ్యక్షులుగా కే.ఎసు, ఉపాధ్యక్షునిగా చెట్టుపల్లి మనోహర్, ప్రధానకార్యదర్శిగా శెట్టిపల్లి రవి, జాయింట్ కార్యదర్శిగా భాను ప్రకాష్, ట్రేజరర్ చెట్టుపల్లి ఆదిలక్ష్మీ, జాయింట్ ట్రేజర్ శెట్టిపల్లి ఎలమందయ్య, కావలి ఆదిశేషయ్య, కమిటీ సభ్యులుగా రేవతి, వెంకాయమ్మ, బుజ్జమ్మ, శివ లింగయ్యలు ఎంపికైనారు.

## శ్రీ శ్రీహరి తీర్ధ స్వామీజీకి ఘన సన్మానం



**కోవూరు జులై 20 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ సత్యానంద ఆశ్రమాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో పయనింపజేస్తున్న శ్రీ శ్రీహరి తీర్థ స్వామీజీకి ఆదివారం భక్తులు పెద్ద ఎత్తున సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు మాట్లాడుతూ శ్రీ శ్రీహరి తీర్థ స్వామీజీ ఇటీవల కాలంలో అనేక భక్తి కార్యక్రమాలను ఏర్పాటు చేసి భారతదేశంలోని వివిధ ప్రాంతాల నుంచి స్వామీజీలు, మాతాజీలు ఇక్కడికి చేరుకుని వారి ద్వారా ఎన్నో ప్రవచనాలు భక్తులకు అందించారన్నారు. అటువంటి వ్యక్తిని సన్మానించుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. అనంతరం స్వామీజీకి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ ధ్యానయోగ భారతికి సంబంధించిన యోగా గురువులు , జిల్లా నలుమూలల నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు. ఆశ్రమ పండితులు డాక్టర్ చీమకుర్తి వెంకటేశ్వరరావు, అవధాని కోట రాజశేఖర్, శ్రీ పురుషోత్తమ తీర్థస్వామి, రామతీర్థ స్వామీజీ, ఆశ్రమ కార్యదర్శి నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## శ్వేతలేఖ సేవలు ఆదర్శనీయం



**కోవూరు జులై 20 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న రైతు సేవా కేంద్రంలో పనిచేస్తున్న శ్వేత లేఖ ఇటీవల బదిలీల్లో భాగంగా పార్లపల్లి సచివాలయంకు బదిలీ అయింది. ఈ సందర్భంగా గ్రామస్తులు పలువురు రైతులు మాట్లాడుతూ శ్వేతలేఖ రైతులకు అవసరమైన సాంకేతిక సహాయం, మద్దతు అందించడంలో మంచి పాత్ర పోషించారన్నారు. ప్రధానంగా నూతన వ్యవసాయ పద్ధతులు, పంటల నిర్వహణపై రైతులకు అవగాహన కల్పించడంలో ఆమె ఎల్లవేళలా ముందుంటారన్నారు. ధాన్యం అమ్మకాల సమయంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పత్రాలు సమకూర్చడం, ఆన్‌లైన్‌లో విజయవంతంగా పేమెంట్‌లు వచ్చేలా చేయడం వంటి సేవలను శ్వేతలేఖ అందించారని వివరించారు. అటువంటి మంచి పనులు చేసిన వ్యక్తి బదిలీ కావడం తమకు బాధ కలిగిస్తున్నా ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీ తప్పదని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే వివిధ పథకాలు నూరుశాతం రైతులకు చేరేలా కృషి చేయడంలో శ్వేతలేఖ కీలకపాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో రైతు నేతలు వై. మీరారెడ్డి, కె. సునీల్‌రెడ్డి జి. శేషురెడ్డి, ఏ. కస్తూరయ్య, సీహెచ్ బాలకోటయ్య, జి. నారాయణరెడ్డి, కిషోర్‌రెడ్డి, గ్రామ రెవెన్యూ అధికారి జగదీశ్వరరావు, కావేటి సురేంద్రరెడ్డి, రైతులు ఉన్నారు.

## రుక్మిణీ కళ్యాణం.. లోక కళ్యాణ కారకం



**కోవూరు జులై 20 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ సత్యానంద ఆశ్రమంలో భాగవతా సప్తాహం చివరి రోజు ఆదివారం భాగవతంలోని రుక్మిణీ కళ్యాణ ఘట్టాన్ని భక్తులకు అవధాని కోట రాజశేఖర్ అర్థమయ్యే రీతిలో వారికి విశదీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుక్మిణీ దేవి శ్రీకృష్ణ భగవానుని భర్తగా పొందగోరి ఉత్తమ భక్తురాలుగా తన మనస్సును ఆ దేవదేవునికి అంకితం చేసిందన్నారు. భక్త రక్షకుడైన శ్రీకృష్ణ భగవానుడు రుక్మిణీ దేవి యొక్క శరణాగతి భావాన్ని మన్నించి రుక్మిణీ దేవిని వరించి ఆ భక్తురాలి అభీష్టాన్ని నెరవేర్చారన్నారు. ప్రతి జీవి రుక్మిణీ వలె భగవంతునికి తనకు తాను కైంకర్యం చేసుకుని భక్తి మార్గాన్ని అనుసరించి ఇహపర సుఖాలను, దైవానుగ్రహాలను పొందవలసి ఉందన్నారు. పోయిన వస్తువులు తిరిగి పొందాలంటే రామాయణంలోని సుందరకాండను కుటుంబంలో ఎటువంటి తగాదాలు లేకుండా అందరూ ఐకమత్యంగా ఉండాలంటే అయోధ్య కాండను పాడి పంటలతో దేశం సుభిక్షంగా ఉండాలంటే మహా భారతంలోని విరాటపర్వాన్ని చదవాలని చదివించాలని వినాలని అనాధిగా పెద్దలు చెప్పడం అందరికీ తెలిసిన విషయమే అన్నారు. అదేవిధంగా వివాహం ఆలస్యం అవుతున్న వధూవరులు భాగవతంలోని రుక్మిణీ కళ్యాణం అనే ఘట్టాన్ని చదవాలని , వినాలని ఆదర్శ దాంపత్యాన్ని అనుగ్రహించగల రుక్మిణీ కళ్యాణం జీవుని దేవుని సన్నిధికి చేర్చగలుతుందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీహరి తీర్థస్వామి, ఆస్థాన పండితులు డాక్టర్ చీమకుర్తి వెంకటేశ్వరరావు, పురుషోత్తమ తీర్థ స్వామీజీ, ఆశ్రమ కార్యదర్శి నాగేశ్వర రావులు పలు సూచనలు చేశారు. అనంతరం భాగవతా సప్తాహం ఆదివారంతో ముగియడంతో అవధాని కోట రాజశేఖర్ దంపతులను పెద్ద ఎత్తున సత్కరించి సన్మానం చేశారు.

## సంక్షేమ బోర్డు నిధులు మళ్లించడం సరికాదు




**కోవూరు జులై 20 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం 1996వ సంవత్సరంలో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ ప్రయోజనాల కోసం బోర్డు ఏర్పాటు చేసిందని రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి నరసింగరావు తెలిపారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలోని కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో భవన నిర్మాణ కార్మిక సంఘం 9వ మహా సభలను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డు నిధులు ఇతర పథకాలకు మళ్లించడంతో భవన నిర్మాణ కార్మికుల నిధులు వారికి అందలేకున్నాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా భవన నిర్మాణ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. కేవలం కాగితాలకే పరిమితమైన వివిధ చట్టాలను భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం పారదర్శకంగా అమలు చేయాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏ. గోపాల్, కె. శ్రీనివాసులు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా 29 మందితో నూతన కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో హరి, సూరిబాబు, కె. శ్రీనివాసులు, సంపూర్ణమ్మ, నజీర్, తదితరులు ఉన్నారు.

## భక్తి శ్రద్దలతో గంగమ్మ తల్లికి పోంగళ్ళు



**రాపూరు,జులై20ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరు పంచాయితీ పరిధిలోని రామిరెడ్డి పల్లి గ్రామంలో ఆదివారం గంగమ్మ తల్లికి భక్తి శ్రద్దలతో పోంగళ్ళ కార్యక్రమం గ్రామస్తులు నిర్వహించారు. ఇందులో బాగంగా ఉదయం గ్రామ దేవతలుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తప్పెట్ల మోతలు, కోమ్ములవాళ్ళ వాయిద్యాలతో మహిళలు తలపై పోంగళ్ల గంపతో గంగమ్మ ఆలయం వద్దకు చేరుకోని పోంగళ్ళు పెట్టుకోని మొక్కులు చెల్లించారు. అనంతరం యాదవులు ప్రత్యేకతంగా కోమ్ములవాళ్ల కధలతో వీరతాళ్ళు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యాదవులు, భక్తులు పాల్గోన్నారు.

## భగవంతుడు సర్వాంతర్యామి



**కోవూరు జులై 20 ప్రభాతవార్త :** భగవంతుడు సర్వాంతర్యామి అని , పరమాత్ముని కీర్తించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని శ్రీ శ్రీహరి తీర్థ స్వామీజీ అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ సత్యానంద ఆశ్రమంలో భాగవతా సప్తాహం కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రతి నెల 7 రోజులు పాటు ఇటువంటి సప్తాహ కార్యక్రమాలను నిర్వహించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తనతో ముందుకు సాగాలన్నారు. ప్రతి ప్రాణి భగవత్సా నిధ్యం కొరకు కృషి చేయాలన్నారు. అహంకార రహితమైన మనస్సును భగవంతునికి సమర్పించాలన్నారు. సంపదలకు బానిస కాకుండా సంపాదించిన సంపదతో తృప్తి చెందాలన్నారు. భగవానుడు శ్రీ సత్యానంద మహర్షి రూపొందిన ఈ స్థలంలో ఇప్పటికే ఎన్నో మహత్తర కార్యామాలను నిర్వహించడం జరిగిందని, దీనిని చివరి వరకు కొనసాగించేలా తమవంతుగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆశ్రమ పండితులు డాక్టర్ చీమకుర్తి వెంకటేశ్వరరావు పలు సూచనలు చేశారు. అనంతరం డాక్టర్ చీమకుర్తి వెంకటేశ్వరరావుకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో ఉన్నారు.

## నమ్మకం మరోమారు మోసపోయింది..!





**తోటపల్లిగూడూరు, జులై 20, ప్రభాతవార్త :** నమ్మకం మో మారు మోసపోయింది. కోట్ల రూపాయల మూల్యం చెల్లించుకుంది. సహజంగా జనం రూపాయికి పది రూపాయిలు సంపాదించాలని అత్యాశకు వెళ్లి ముక్కు, మొఖం తెలియని వారిని నమ్మి మోసపోతుంటారు. కానీ మనం చెప్పుకునే బాధితులు మాత్రం గ్రామంలో ఉన్న ఓ పేరున్న వ్యక్తిని నమ్మి ధర్మ వడ్డీకి ఇచ్చి కొందరు, బంగారం చేసి ఇస్తాడని కొందరు అతనికి డబ్బు ఇచ్చారు. మరి కొందరు బంగారం మెరుగు పట్టించి తేవాలని తమ నగలను అతనికి ఇచ్చారు. అయితే ఆ మోసగాడు రాత్రికి రాత్రి ఇంటిని ఖాళీ చేసి ఊరు వదిలి వెళ్ళిపోయాడు. తోటపల్లిగూడూరు మండలంలో సంచలనం కలిగించిన ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కోడూరు పంచాయతీ పరిధిలోని మహాలక్ష్మీపురం బిట్ వన్లో నివాసం ఉంటున్న కొనగళ్ళ చిన్నయ్య అలియాస్ చిన్నబ్బాయ్ సుమారు 15 సంవత్సరాల నుంచి బంగారు కుదువబెట్టుకుని తక్కువ వడ్డీకి అప్పు ఇచ్చే వ్యాపారం చేస్తున్నాడు. ఇతను కుదవ వ్యాపారమే కాకుండా బంగారు మెరుగుపెట్టడం, పాత బంగారు కరగదీసి కొత్త వస్తువులు తయారు చేసే పని కూడా చేస్తూ ఉంటాడు. ఈ చిన్నబ్బాయ్ చాలా కాలంగా ఈ వ్యాపారం చేస్తూ ఎంతో నమ్మకంగా ఉంటూ గ్రామస్తులకు భాగా దగ్గరయ్యాడు. అంతే కాకుండా కొంత మంది అతన్ని నమ్మి ఇతని దగ్గర అయితే డబ్బులు భద్రంగా ఉంటాయని కొందరు సన్న, చిన్న కారు రైతులు, కూలీ, నాలి చేసుకుని జీవించే కొంత మంది తమ పిల్లల చదువుల కోసం, పెళ్లిళ్ళ కోసం పని కొస్తాయని అతని దగ్గర డబ్బులు దాచి పెట్టుకునేవారు. ఇచ్చిన వారికి చిన్నబ్బాయ్ కొంత కాలం ధర్మవడ్డీ చెల్లిస్తూ వచ్చాడు. అలాగే కొంత మంది పాత బంగారం అతనికి ఇచ్చి దానిని కరగదీసి కొత్త వస్తువులను తయారు చేసివ్వమని బంగారంతో పాటు కొత్త వస్తువులకు అదనంగా అయ్యే డబ్బులు కూడా ఇచ్చారు. ఇలా సుమారు 40 నుంచి 45 మంది చిన్నబ్బాయికి సుమారు మూడు కోట్ల రూపాయలు డబ్బులు ఇచ్చారు. 25 నుంచి 30 సవర్ల బంగారు ఆభరణాలు ఇచ్చారు. అలా వచ్చిన కాడికి వారందరి వద్ద బంగారు, డబ్బు వసూళ్ల చేశాడు. మన కిలాడి చిన్నబ్బాయ్ కొంత కాలంగా ఇచ్చిన వారికి బంగారం ఇవ్వలేదు. డబ్బులు ఇవ్వలేదు. చిన్నబ్బాయి మొదట మహాలక్ష్మీపురం సమీపంలో ఉన్న వెంకన్నపాలెం గ్రామంలో నివాసం ఉంటూ అక్కడి నుంచి మహాలక్ష్మీ వచ్చి స్థిరపడ్డాడు. ఇక్కడ ఎకరా పొలం, ఇల్లు కట్టుకొని స్థిరపడ్డాడు. ఈ క్రమంలో ఈయనను నమ్మి అతని వద్ద బంగారం కుదవ పెట్టుకునే వారు కొంత మంది, బంగారం చేయించి ఇవ్వమని డబ్బులు ఇచ్చిన వారు, వడ్డీకి డబ్బులు ఇచ్చిన వారిని అందరిని మోసం చేసి ఊరు వదిలి పరారయ్యాడు. ముందుగా పక్కా ప్లాన్ చేసుకున్న ఆ మోసగాడు తనకున్న సొంత ఇంటిని బ్యాంకులో రూ.25లక్షలకు కుదవ పెట్టాడు. ఈయనకు ఎకరా పొలం కూడా ఉంది. దాన్ని కూడా రూ.55లక్షలకు అమ్మి వేసినట్లు సమాచారం. ఇలా ముందుగా అన్నీ ప్రణాళికలు సిద్ధం చేసుకుని అతను ఉడాయించాడు. దీంతో బాధితులు అంతా లబో దిబోమంటున్నారు. కొద్ది రోజులు చిన్నబ్బాయ్ తిరిగి వస్తాడని తుది ఆశలు పెట్టుకున్న బాధితులు అతను రోజులు గడిచినా రాకపోయే సరికి దిగాలు పడ్డారు. స్థానిక ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి, స్థానిక సీఐకి తమ గోడు వెళ్ళబోసుకున్నారు. మీకు న్యాయం చేస్తామని వారు భరోసా ఇవ్వడంతో తది ఆశలు పెట్టుకుని న్యాయం కోసం ఎదురు చూస్తున్నారు. ఇకనైనా పోలీసు ఉన్నతాధికారులు వారికి న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**ముత్తుకూరు, జులై 20, ప్రభాతవార్త :** ముత్తుకూరు ఈదూరు పాఠశాలలో 1990-91వ సంవత్సరం చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ పూర్వ సమ్మేళనంకు నిర్వాహకులు శంకర్, సుబ్బయ్య, శీను, కారంశెట్టి శివరామ్ ప్రసాద్ శర్మ, రాజా, ముత్యాలయ్య తదితరులు పర్యవేక్షించారు. అనాటి ఉపాధ్యాయులను సన్మానించి ఉపాధ్యాయులతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసారు. అనంతరం ఒకరినొకరిని పరిచయం చేసుకున్నారు. ఈ స్థాయికి వారు రావడానికి ఉపాధ్యాయులు పాత్ర కీలకమని అన్నారు. ఆ నాటి ఉపాధ్యాయులు చెప్పిన చదువుల వల్లే మేమందరం ఉన్నత స్థాయిలో ఉన్నామని పేర్కొన్నారు.

## యువత క్రీడలలో రాణించాలి




**ఇందుకూరుపేట, జులై 20, ప్రభాతవార్త :** యువత క్రీడల్లో రాణించాలని మాజీ ఎంపీటీసీ శ్రీహరికోట ప్రసాద్ అన్నారు. ఆదివారం ఇందుకూరుపేట మండలంలోని నరసాపురం ఎంవీఆర్‌ఆర్ జిల్లా పరిషత్ పాఠశాల నందు మార్నింగ్ స్టార్స్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన దినేష్ వారియర్స్ టీం సభ్యులకు మాజీ ఎంపీటీసీ శ్రీహరికోట ప్రసాద్ ముఖ్య అతిధులుగా విచ్చేసి గెలుపొందిన, ప్రతిభ కనపరచిని క్రీడాకారులకు బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా క్రీడల వైపు మొగ్గు చూపాలని అన్నారు. నేడు అనేక వ్యసనాలతో యువత పెడదారి పడుతుందని, ఖచ్చితమైన లక్ష్యాలను ఎంచుకోవాలన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ సురేష్, నరేష్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవల్లి ,దేవసేన సమేత సుబ్రమణ్యస్వామి గ్రామోత్సవం



**బుచ్చి జులై 20 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో ఆషాడ మాసం కృత్తిక నక్షత్రం సందర్భంగా శ్రీవల్లి దేవసేన,శ్రీ సుబ్రమణ్యేశ్వరస్వామి వారు నెమలి వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. మంగళవాయిద్యాల నడుమ గ్రామోత్స వం కన్నుల పండుగగా జరిగింది. ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా రాజవోలు గ్రామానికి చెందిన చిట్టుమూరు వెంకటరెడ్డి, సుగుణమ్మ ఉభయకర్తలుగా వ్యవహరించారు. గ్రామోత్స వంలో భక్తులు స్వామి, అమ్మవార్లకు కొబ్బరికాయలు, పండ్లు పుష్పాలు, హారతులు సమర్పించారు. భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకొని తీర్ద ప్రసాదాలు స్వీకరించారు.కార్యక్రమాలను ఆర్వభూమి శ్రీనివాసులురెడ్డి పర్యవేక్షించారు. ఈకార్యక్రమంలో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ ,ఆలయ ఇఒ ఆర్వభూమి శ్రీనివాసులురెడ్డి , జొన్నవాడ దేవస్థానం కామాక్షితాయి ఉత్స వ కమీటి మాజీ చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి, జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, పుట్టా లక్ష్మీకాంతమ్మ, జొన్నవాడ సర్పంచ్ కందికట్టు పెంచలయ్య, కనపర్తి నాగేంద్ర,తిరువాయిపాటి నందకుమార్, ముంగర సుధాకర్, శ్రీశైల శశిశేఖర్‌శర్మ, పాలూరు చాముండేశ్వరీ, కొల్లపూడి శారద, పెన్నతూరు సుమలత, గండ్రకోట రమాదేవి, జొన్నలగడ్డ వరలక్ష్మీ, ఇమ్మడిశెట్టి సౌజన్యలక్ష్మీ, బుచ్చి నగర పాలక పంచాయితీ వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి , కౌన్సి లర్ అందె ప్రత్యూషా, మోర్ల మురళీ, బిజెపి రూరల్ అద్యక్షులు మనోహర్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఇనుగూరు బాలయ్య, తదితరులు పాల్గోన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం

ఉచిత మెగా వైద్య, రక్తదాన శిబిరాలను ప్రారంభించిన వీబీఆర్




**నెల్లూరు, జులై 20, ప్రభాతవార్త -వైద్యం** నిండు ప్రాణాలను కాపాడేందుకు రక్తదాన శిబిరాలు దోహదపడతాయని, యువత ఇటువంటి రక్తదాన శిబిరాల్లో పాల్గొని రక్తదానం చేసేందుకు ముందుకు రావాల్సి న అవసరం ఎంతైనా ఉందని వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. ఆదివారం లయన్స్‌క్లబ్ ఆఫ్ నెఉల్లూరు 60 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ 6వ డివిజన్ అధ్యక్షుడు కొండ ప్రవీణ్ శంకర్ నేతృత్వంలో నగరంలోని స్థానిక పప్పుల వీధినందు గల వైవీఎం ఉక్కల్లో ఉచిత మెగా వైద్య శిబిరంతో పాటు, రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి హాజరై రక్తదాతలను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమన్నారు. రెడ్ క్రాస్‌లో రక్త నిల్వల కోసం ప్రతి ఒక్కళ్ళు కృషి చేయాలని పేర్కొన్నారు. అలాగే తన సొంత నిధులతో డివిజన్ పరిసర ప్రాంతాల్లోని నిరుపేదల కోసం ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి దంత, కంటి పరీక్షలను నిర్వహించి వారికి అవసరమైన మందులు అందించే మంచి కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని నిర్వాహకులు కొండ ప్రవీణ్ శంకర్‌ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కో క్లస్టర్ అన్నపూర్ణ, యూనిట్ ఇన్‌చార్జి రామకృష్ణ, డివిజన్ నాయకులు మోహిత్ సుధాకర్ శివకుమార్ రాజ్యలక్ష్మీ, రాజేశ్వరి, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు శ్రీధర్, కార్యదర్శి రామకృష్ణ, కోశాధికారి వెంకటేశ్వర్లు, స్థానిక తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, నారాయణ వైద్య కళాశాల హాస్పిటల్ వైద్యులు పాల్గొన్నారు.

## శ్రీనివాస కళ్యాణానికి రావాలంటూ ఆహ్వానం



**ఉదయగిరి, జులై 20 ,ప్రభాతవార్త** ఆగష్టు 9న ఉదయగిరి శ్రీ రంగనాయకుల గుడి ఆలయ ప్రాంగణంలో జరిగే శ్రీ శ్రీనివాస కళ్యాణానికి రావాలంటూ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆయన సతీమణి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలను ఉదయగిరి ప్రఖండ విశ్వహిందూ పరిషత్ నాయకులు ఆహ్వానం పలికారు. కళ్యాణాన్ని వైభవంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. వారిలో విప్లవ కుమార్‌రెడ్డి, కే.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## సమరసతా సేవా పౌండేషన్ నేతృత్వంలో "అమ్మకు సారె సమర్పణ"



**బుచ్చి జులై 20 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం సమరసతా సేవా పౌండేషన్ ఆద్వర్యంలో " అమ్మకు సారె సమర్పణ "కార్యక్రమాన్నిన నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి,చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ, శ్రీ విజయ దుర్గా పీఠం (గూడూరు) ఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర సంస్కృతి ప్రముఖ్ కోట సునీల్ స్వామి, శ్రీ దత్తాత్రేయ పీఠం మాతా అనంతానందగిరి, ఆర్ఎస్ఎస్ ప్రముఖ్ బాలు సుబ్బారావు వ్యవహారించారు.మహిళలు పెద్దఎత్తున శ్రీమల్లికార్జునస్వామి,కామాక్షితాయికి సారె సమర్పించారు.ఈ సందర్భంగా మాతాజీ స్త్రీ మూర్తి యొక్క గొప్పతనం గురించి తెలియజేశారు. ఈకార్యక్రమంలో జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు దంపతులు, సమరసతా సేవా పౌండేషన్ సభ్యులు శ్రీనివాసులు, కుదుముల విజయకృష్ణా, మాజీ ఎంపిటిసి సభ్యులు చేవూరు వినయ్‌నారాయ ణ, సుబ్బారావు, కౌన్సి లర్ మల్లారెడ్డి దంపతులు, సీనియర్ బిజెపి నాయ కులు ఇనుగూరు బాలయ్య, జి. శ్రీని వాసులు, సమరసతా వేదిక మహిళా విభాగం మహిళలు పాల్గోన్నారు.



## ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ పట్టించుకోండి

### ఆదమరిస్తే అంతే సంగతులు



**కలువాయి జులై 20 ప్రభాతవార్త** మండలంలోని రాజుపాళెం,పరమానంద ఆశ్రమం వద్ద దక్షణ కాలువ లీకేజి నీటి వల్ల ఏడాది క్రితం ప్రధాన రహదారిపై బ్రిడ్జి కూలి పోవడం జరిగింది. ఇప్పటి వరకు తాత్కాలిక మరమ్మత్తుల కింద సంబందిత అధికారులు డైవర్షన్ రోడ్డు వేసి వాహనాలు నడపడం జరుగుతుం ది .సోమశిల ప్రాజక్టు టూరిజం ప్రదేశం కావడంతో ప్రతి నిత్యం ఎక్కువ సంఖ్యలో వాహనాలు వెళుతుంటాయి. ఇతర ప్రాంతాల నుండి కొత్త వ్యక్తులు ఎక్కువ గా వస్తుంటారు. విషయం తెలియని వారు డైవర్షన్ వద్ద ప్రమాదాలకు గురౌతున్నారు. అదే ప్రదేశాలో వాహనాలు మలుపు తిరిగేందుకు వీలు లేకుండా ఉండడంతో ప్రమాదాలు జరుగుతున్నా యి. ఎన్ని ప్రమాదాలు జరిగినా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ఈవిషయాన్ని శాసనసభ్యు లు కురుగొండ్ల రామకృష్ణా దృష్టికి తీసుకొని వెళ్ళనున్నట్లు పలువురు పేర్కున్నారు.ఆదివారం అనంతసాగ రం మండలానికి చెందినా ఇద్దరు వ్యక్తులు అదే మార్గాన మోటార్ బైకు మీద వెళుతు అదుపు తప్పి కాలువలో పడిన సంఘటన చోటు చేసుకుంది. గాయాలు కావడంతో వారిని ఆసుపత్రికి తరలించారు.

## ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి అరెస్ట్ రాజకీయ కక్ష సాధింపు చర్య

మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి




**ఆత్మకూరు, జులై20,ప్రభాతవార్త :** రాజంపేట ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి అరెస్ట్ రాజకీయ కక్ష సాధింపు చర్య అని ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు, వైఎస్‌ఆర్‌సిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. పెద్దిరెడ్డి కుటుంబాన్ని , వైఎస్‌ఆర్‌సిపి ని ఇబ్బంది పెట్టడమే ప్రభుత్వ లక్ష్యంగా, రాజకీయ దురుద్దేశంతో తప్పుడు విచారణలు, అక్రమ అరెస్ట్‌లు , లేని లిక్కర్ స్కామ్‌ను సృష్టించి అరెస్టులు చేస్తున్నారన్నారు. ఇది ఇంకా కొనసాగితే ఏమాత్రం సహించమన్నారు. ప్రభుత్వ తీరును ప్రజల్లో ఎండగడతామన్నారు. కూటమి ప్రభుత్వ కక్షపూరిత రాజకీయాలు తారాస్థాయికి చేరుతున్నాయన్నారు. వ్యక్తులను ముందుగానే టార్గెట్ చేసుకొని లేనిపోని ఆరోపణలతో పచ్చ మీడియాలో రాయిస్తున్నారని , దానికి అనుగుణంగా కొంతమందిని భయపెట్టి స్టేట్‌మెంట్‌లు తీసుకుంటున్నారని అలా ఇరికించి జైల్లో వేసే ప్రయత్నాలు చేస్తున్నారని, అందులో భాగంగానే ఎంపి మిథున్‌రెడ్డిపై కేసు నమోదు చేశారన్నారు. అవినీతి జరిగిందా లేదా అనేది ప్రజలకు తెలుసని ప్రభుత్వ ఆధ్వర్యంలో షాపులు నడిస్తే ఇక అవినీతి ఎక్కడ నుంచి వస్తుంది, ఏమీ లేని కేసులు ఇప్పుడు అందరిన్ని అరెస్ట్‌లు చేస్తూ ఇబ్బంది పెడుతున్నారన్నారు. వైఎస్‌ఆర్‌సిపి అధ్యక్షుడు వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి చుట్టూ ఉన్నవారందరినీ అరెస్ట్ చేసి భయపెట్టాలని కూటమి ప్రభుత్వం చూస్తుందన్నారు. నిజాలు నిదానంగానైనా బయటకు రాకమానదన్నారు. త్వరలో ప్రజలు కూటమి ప్రభుత్వానికి బుద్ధిచెబుతారని మాజీ ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు.

## అర్యవైశ్యులచే సియం చిత్రపఠానికి పాలాభిషేకం



**కావలి రూరల్, జూలై 20, ప్రభాతవార్త** కావలోలో ఆదివారం అర్యవైశ్యులచే సియం నారా చంద్రబాబు నాయుడు చిత్రపఠానికి పాలబిషేకం నిర్వహించారు. అమరజీవి పోట్టిశ్రీరాములు శృతివనాన్ని అమరావతిలో 53 అడుగుల పోట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఏర్పాడు చేయడం నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయమన్నారు. కావలి మండలం అర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తటవర్తి రమేష్ ఆధ్వర్యంలో కావలి పట్టణంలో శ్రీ పోట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంరతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపఠానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్బంగా అర్యవైశ్య సంఘం నేతలు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అమరావతిలో శ్రీ పోట్టి శ్రీరాములు స్మృతి వనం మరియు ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అర్యవైశ్యులకు ఎంతో గర్వకారణంగా వుందని తెలిపారు. అర్యవైశ్యులకు ఎంతో అండగా తెలుగుదేశం ప్రభుత్వం వుందన్నారు. కావలిలో అర్యవైశ్యులకు అండగా వుంటున్న ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణా రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ తెలుగుదేశం ఆధ్యక్షులు గుత్తికోండ కిశోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబు రావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర లిగల్ సెల్ ఉపాధ్యక్షుడు పోట్లూరు శ్రీనివాసులు, సోమశిల ప్రాజెక్ట్ మాజీ ఛైర్మన్ కండ్లగుంట మధుబాబు నాయుడు, పట్టణ టిడిపి మాజీ అధ్యక్షుడు అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా పలువురు అర్యవైశ్య నేతలు తదితరలున్నారు.

## బదలీ అయిన అధికారులకు సన్మానం



**సంగం జులై 20 ప్రభాతవార్త** సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామ పంచాయితీ కార్యాలయంలో పనిచేస్తు బదలీపై వెళ్లిన సచివాలయ సిబ్బందిని సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. సచివాలయంలో వారు చేసిన సేవలను కొనియాడారు. వారు బదలీ అయిన ప్రాంతంలో ఇంకా ప్రజలకు మరెన్నో సేవలందించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు పాల్గోన్నారు.

## న్యాయ వ్యవస్థ, పోలీసు శాఖ సమన్వయంతోనే ప్రజలకు సత్వర న్యాయం

- జిల్లా న్యాయమూర్తి జి. శ్రీనివాస్



**నెల్లూరు క్రైమ్, జూలై 20, ప్రభాతవార్త:** న్యాయ వ్యవస్థ, పోలీసు శాఖ సమన్వయంతోనే ప్రజలకు సత్వర న్యాయం, తద్వారానే ప్రజలకు ఇరువ్యవస్థలపై నమ్మకం కలుగుతుం దని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన అర్ధ వార్షిక నేర సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఎస్పీ జి కృష్ణ కాంత్‌తో కలిసి పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. సమాజంలో శాంతి భద్రతలను పరిరక్షించి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిరోధించి, ప్రజాజీవన విధానంలో ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పడమే భాధ్యత అని న్యాయమూర్తి స్పష్టం చేశారు. కొత్త చట్టాలు అమలులో ఉన్నందున క్షుణ్ణంగా అవగాహన పొందాలని, అందుకు ఇరుశాఖల సమన్వయము కొరకు తగిన సలహాలు, సూచనలు చేశారు. ఎస్పి జి. కృష్ణ కాంత్ మాట్లాడుతూ జిల్లాలో నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్, అస్తి సంబంధిత నేరాలు, ఇతర కేసుల నమోదు, చేధనల గురించి సర్కిల్ వారీగా పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించి, దిదీ ఫైల్స్ క్షుణ్ణంగా పరిశీలన చేసారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నుండి ఇచ్చే ఆదేశాలు, కార్యక్రమాలు తప్పనిసరిగా నిర్వహించాలని, ఆయా పోలీసు అధికారులు గ్రామాల సందర్శన తప్పనిసరిగా చేయాలని ఆదేశించారు. ప్రజలతో మమేకమై వారితో స్నేహభావంతో సహాయకారిగా మెలిగినప్పుడే పోలీసులు పట్ల సదాభిప్రాయం ఏర్పడి విశ్వాసం పెరుగుతుందని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించాలని, ఇతర ప్రభుత్వ విభాగాలతో కలసి బ్లాక్ స్పాట్స్ సందర్శించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫాస్ట్ ట్రాక్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి నిందితులకు శిక్ష పడేలా చూడాలని ఆదేశించారు. గంజాయి, మట్కా, పేకాట, ఇసుక అక్రమ రవాణా, తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేయాలని, సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు. సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల అనర్థాలు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, బాల్య వివాహాలు, గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్, తదితర అంశాలపై అవగాహ కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో చైతన్యం కల్పించాలి సూచించారు. పెండింగ్‌లో ఉన్న గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులు, హత్య కేసులు, పిఓసిఎస్‌ఓ, రేప్ కేసులు, డెకాయిటి, రాబరీ, ప్రాపర్టీ, వాహనాలు దొంగతనం, మిస్సింగ్, చీటింగ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్, రికవరీల గురించి సర్కిల్ వారీగా పోలీస్ అధికారులతో సమీక్ష జరిపారు. ఈ సమావేశంలో అడిషనల్ య్ ు న్ . వి . ( అ డి ్మ న్ ) సిహెచ్.సౌజన్య, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులురెడ్డి, జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు.



## ప్రారంభానికి సిద్ధమైన పెట్రోల్ బంక్



**కోవూరు జులై 20 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో పడుగుపాడు సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో హెచ్‌పీ పెట్రోల్ బంక్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. సొసైటీ పర్సన్ ఇన్‌చార్జి సుబ్రహ్మణ్యం , సొసైటీ సీఈవో గోవర్ధన్‌రెడ్డిలు ప్రత్యేకంగా చొరవ తీసుకుని ఈ నిర్మాణ పనులు మరింత వేగవంతం అయ్యేలా తగు చర్యలు తీసుకున్నారు. జిల్లా సహకార శాఖ సూచనలు మేరకు ఈ పెట్రోల్ బంక్ నిర్మాణ పనులు నాణ్యతగా చేపట్టి త్వరలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నారు.

## 16వ డివిజన్‌లో సమస్యల సాధనకు కృషి



**నెల్లూరు, జూలై 20, ప్రభాతవార్త-విద్య :** నగరంలోని స్థానిక 16వ డివిజన్‌లో ప్రజా సమస్యల సాధనకు 24 గంటలూ అందుబాటులో ఉంటామని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,ఆయన సతీమణి గునుకుల విజయలక్ష్మీలు తెలిపారు. 16వ విడివిజన్‌లో స్థానిక జనసేన నేతలు నరహరి, వెంకటరమణ, మౌనిక ల పిలుపు మేరకు వారు ఆదివారం గుర్రాలమడుగు ప్రాంతాని సందర్శించారు. స్థానికులతో మాట్లాడి అక్కడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు ఈప్రాంతంలో నాలుగు అడ్డరోడ్డులో కాలువపై వేసిన రోడ్లు కుంగిపోయాయని, విద్యుత్‌లైట్ల ఏర్పాటు, మంచినీరు సౌకర్యం, హ్యాండ్ పంపు రిపేరు, పోలీయో బాధితునికి పెన్షన్ మంజూరు తదితర సమస్యలను స్థానికులు తమ దృష్టికి తీసుకురావటం జరిగిందన్నారు. వెంటనే ఆయా సమస్యలను సచ్చివాలయాల సిబ్బందికి, కార్పోరేషన్ కమిషర్ దృష్టికి తీసుకువెళ్లి సత్వరమే పరిష్కరించేందుకు కృషిచేస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఈ ప్రాంతంలో ఏ సమస్యలు వున్నా తమ దృష్టికి తీసుకురావాలని తాము నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటామన్నారు. అలాగే నెల్లూరు నగర నియోజకవర్గం పరిధిలోని 23 డివిజన్‌లలో తమ పార్టీ ఇన్‌చార్జ్‌లు, వాలంటీర్లు స్వచ్ఛందంగా ప్రజలకు అందుబాటులో ఉండి ఆయా ప్రాంతాల్లోని సమస్యల పరిష్కారానికి పాటుపడాతారని తెలిపారు. కూటమి ప్రభుత్వ హయాంలో ప్రజలకు వచ్చే సమస్యలు యుద్ధ ప్రాతిప్రతికన పరిష్కరించటం జరుగుతుందని పేర్కొన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన మాటలను కూటమి ఎంత కష్టమైన నిలబెట్టుకుంటుందన్నారు. అలాగే నెల్లూరు నగర ఎమ్మెల్యే, మున్సిపల్‌శాఖమంత్రి నారాయణ వంటి విజనరీ నాయకులు నగరం నుండి ప్రాతినిధ్యం వహించటం గర్వకారణమని, ఆయన చోరవతో ఇప్పటికే నగరంలోని వందల పార్కులు ప్రారంబానికి నోచుకుని ప్రజలు అందుబాటులోకి వాచ్చయని, నరగ అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల స్వచ్ఛందంగా సమస్యలు తెలపండి : తహశీల్దార్ స్ఫూర్తి రెడ్డి



**కొడవలూరు, జూలై 20, ప్రభాతవార్త:** సోమవారం జరిగే ప్రజా వేదిక పరిష్కార కార్యక్రమంలో మండల ప్రజలు పాల్గొని వారి సమస్యలను తెలియపరచాలని తహసిల్దార్ కె.స్ఫూర్తి రెడ్డి ఒక ప్రకటన తెలిపారు. మండల ప్రజలు ఎలాంటి సమస్య ఉన్న స్వచ్ఛందంగా తెలియపరచి వారి సమస్యలు పరిష్కరించుకోవాలని తెలియజేశారు. రేషన్ కార్డులు లేనివారు త్వరగా ఆన్లైన్ నమోదు చేసుకోవాలి, ఇళ్లకు, స్థలాలకు పట్టాలు లేని వారు కూడా తెలపండి తదుపరి జిల్లా అధికారుల ఆదేశాలతో నూతన రేషన్ కార్డులు మంజూరు, పట్టాలు ఇవ్వడం జరుగుతుందన్నారు.

## జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్‌కు స్వల్ప అస్వస్థత

**నెల్లూరు క్రైమ్, జూలై 20, ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ జి కృష్ణ కాంత్ ఆదివారం స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. నిర్దేశిత కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం ఇంటికి వెళ్లే క్రమంలో ఆయన అస్వస్థతకు గురయ్యారు. వెంటనే ఆయన వెంట ఉన్న సిబ్బంది ఎస్పీని కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు సమాచారం. గతంలో ఒకసారి ఇదే తరహాలో అనారోగ్యానికి గురై ఎస్పీ ఆసుపత్రిలో చేరడం విదితమే.

## యాక్సిస్ బ్యాంకులో 15 కోట్లు దోపిడీ


- ఫేక్ కంపెనీలను సృష్టించి ఎస్సీ, ఎస్టీలను సాఫ్ట్ వేర్ ఉద్యోగులుగా చూపి మోసం
- కేసు నమోదు చేసి ఎనిమిది నెలలు అయినా ఎలాంటి చర్యలు లేవు
- విచారణ జరిపి నిందితులను అరెస్టు చేసి, భాధితులకు న్యాయం చేయాలి
- యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య



**నెల్లూరు సిటీ, జూలై 20, ప్రభాతవార్త** ఫేక్ కంపెనీలను సృష్టించి ఎస్సీ, ఎస్టీలను సాఫ్ట్ వేర్ ఉద్యోగులుగా చూపి యాక్సిస్ బ్యాంకులో 15 కోట్లు దోపిడి చేసారని యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య పేర్కొన్నారు. భాధితులతో కలిసి యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య ఆదివారం యానాదుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నెల్లూరులోని వెన్నెలకంటి రాఘవయ్య భవన్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కెసి పెంచలయ్య మాట్లాడుతూ ఈ కుంభకోణం పై సిబిఐవిచారణ జరపాలన్నారు. దీని వెనుక కొంతమంది బ్యాంకు సిబ్బంది పాత్ర కూడా ఉందన్నారు. నిందితులు జాలి వాసుదేవనాయుడు, అల్లాభక్షు, శివ, వెంకట్‌లను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. భాదితులు చలంచర్ల లక్ష్మినారాయణ, ఆయన భార్య జరిగిన మోసాన్ని వివరించి భోరున విలపించారు. విలేకర్ల సమావేశంలో సంఘం జిల్లా చైర్మన్ రాపూరు కృష్ణయ్య, జిల్లా అధ్యక్షులు మానికల మురళీ, ప్రధాన కార్యదర్శి మాకాని రవీంద్ర, మహిళా అధ్యక్షురాలు చెంబేటి ఉష పాల్గొన్నారు.

## ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి అరెస్ట్ దుర్మార్గం

- ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి
- టీడీపీ పార్టీ రాక్షస పాలన పై తీవ్రంగా విరుచుకు పడ్డ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, జూలై 20, ప్రభాతవార్త** నెల్లూరు రాంజీ నగర్ ఆఫీస్ లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఈరోజు కూటమి ప్రభుత్వం అత్యంత దుర్మార్గంగా వ్యవహరిస్తూ వైయస్ఆర్సీపీ నేతలే టార్గెట్ గా వారిపై అక్రమకేసులు బనయిస్తుందన్నారు. పెద్దిరెడ్డి మిధున్ రెడ్డిని మద్యం కేసు అంటూ ఒకటి సృష్టించి ఎలాంటి ఆధారాలు లేకపోయినప్పటికీ కేవలం కక్షపూరితంగానే అరెస్టు చేశారని మండిపడ్డారు. అక్రమ అరెస్టు సభ్య సమాజం తలదించుకునేలా రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీని ప్రజలు అసహ్యించుకునేలా ఉందన్నారు. చంద్రబాబు నాయుడు సొంత జిల్లా చిత్తూరు జిల్లాలో వైఎస్సార్ సీపీకి బలమైన నేతలుగా ఉన్న పెద్దిరెడ్డి కుటుంబాన్ని ఇబ్బంది పెట్టి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని, దెబ్బతీయాలని, చంద్రబాబు నాయుడు ఈ విధమైన కుట్రలకు తెరలేపారని అని అన్నారు. అయితే గతంలో చంద్రబాబు నాయుడు సొంత జిల్లాలో తెలుగుదేశం పార్టీ ఉనికి కోల్పోయేలా చేసిన చరిత్ర పెద్దిరెడ్డి కుటుంబానిదాన్నారు. ఆ కక్ష్య సాధింపు చర్యల్లో భాగంగానే ఈరోజు మిధున్ రెడ్డిని అక్రమ అరెస్టు చేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను.. ప్రశ్నిస్తున్న వైఎస్ఆర్సిపి నేతలే టార్గెట్‌గా ఈ అక్రమ అరెస్టులు జరుగుతున్నాయన్నారు. దానికి ఉదాహరణ కాకాని గోవర్ధన్ రెడ్డి అక్రమ అరెస్ట్ అని అన్నారు. ఇప్పటివరకు కాకాని గోవర్ధన్ రెడ్డి పై 17 అక్రమ కేసులు పెట్టి ఆయనకు బెయిల్ రాకుండా అక్రమంగా నిర్బంధిస్తున్నారని అన్నారు. అలాగే వైసిపి నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, వల్లభనేని వంశీ కృష్ణమోహన్ రెడ్డి గారిని, ధనుంజయ రెడ్డిని.. ఇలా అనేక మందిపై అక్రమ కేసులు పెట్టుకుంటూ కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రజలకు ఇచ్చిన అబద్ధపు హామీలను ఆ పార్టీ దుర్మార్గాలను ఇంకెవరూ ప్రశ్నించకూడదు అన్న ఏకైక ఉద్దేశంతోనే ఈ అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని కూటమి ప్రభుత్వాన్ని కోరుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పోరాటాలకు ప్రజల నుంచి విశేష మద్దతు లభిస్తుండడంతో ఎలాగైనా ఆ పార్టీ నేతలను ఇరుకున పెట్టాలని.. ఇలాంటి చర్యలకు తెలుగుదేశం పార్టీ దిగుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ చేస్తున్న దుర్మార్గాలను అక్రమ అరెస్టులను ప్రజలు గమనిస్తున్నారని త్వరలోనే ప్రజలు రోడ్డెక్కి వారు చేస్తున్న అన్యాయాలు ప్రశ్నించే రోజు దగ్గరలోనే ఉందన్నారు.